ఇక నుండి డిజిటల్ సర్వే ద్వారా పంటల నమోదు

• దుబ్బాక ఏఓ ప్రవీణ్ కుమార్

దుబ్బాకటౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ):యాసంగి సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటలను డిజిటల్ సర్వే (డీసీఎస్) ద్వారా నమోదు చేస్తున్నామని దుబ్బాక మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను (డీసీఎస్) ద్వారా సర్వే చేయడం జరిగింది. మండలంలోని ఏఈఓ లు సర్వే నంబర్ల వారిగా రైతులు వారి పోలాల్లో పండిస్తున్న పంటల సర్వే, ఎంత విస్తీర్ణం, ఏ రకం పంట సాగు చేస్తున్నారు. నీటి వనరులు మొదలగు వాటిని నమోదు చేయడం కోసం సిబ్బందితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పంటల సాగును ఏపీపీ లో నమోదు చేయడమే కాకుండ ఆ పంట యొక్క ఫోటొలను తీయడం జరుగుతుందన్నారు. రైతు వారిగా కచ్చితమైన వివరాలు లొకేషన్ ఆధారంగా సేకరించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఏఈఓ లు తమ పొలానికి వచ్చినపుడు పంట సాగు వివరాలు, భీడుగా ఉన్న భూమి మొదలగు వివరాలు సరిగా చెప్పాలన్నారు. పంటలు

రైతు నర్సింలు వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

అమ్ముకునే సమయంలో రైతులకు ఎలాంటి సమస్యలు రావని తెలిపారు. ప్రతి రైతు మీ దగ్గరకు వచ్చే ఏఈఓ లకు పూర్తి సమాచారం ఇవ్వాలని రోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సురేందర్, సంతోష్, రైతులు పాల్గొన్నారు.

ఉచ్చిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్‌లో ఉచ్చిత వైద్యశిబిరంలో బిపీ పరీక్షలు చేసుకుంటున్న మాజీ జెడ్పీటీసీ రవిందర్‌రెడ్డి

దుబ్బాకటౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ):ఉచ్చిత వైద్య శిభిరాలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకొవాలని దుబ్బాక మాజీ జడ్పీటీసీ సభ్యులు కడ్తల రవిందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మాజీ జడ్పీటీసీ రవిందర్ రెడ్డి సూచన మేరకు సిద్దిపేటలోని లోహిత సాయి హాస్పిటల్ వారు ఉచ్చిత వైద్య శిభిరం నిర్వహించారు. ఆ కార్య క్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచ్చిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం చాల అరుదని ఇలాంటి ఏర్పాటు చేసినపుడు ప్రజలు అందులో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. మీ శరీరంలో ఉన్న రుగ్మతులు భయటపడుతాయన్నారు. అపుడే వాటికి నయం చేసే మందులు గాని టీకా గాని లేదా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఇలాంటి వాటిని ప్రజలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఈ ఉచ్చిత వైద్య శిభిరంలో పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. అనంతరం ఉచ్చిత వైద్య శిభిరం ప్రారంభించారు. ఇందులో లోహిత సాయి వైద్యులు, సిబ్బంది పాల్గొని చట్టు పక్కల గ్రామాల ప్రజలకు పెద్ద సంఖ్యలో వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసుకున్న రోగులకు ఉచ్చితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో లోహిత సాయి ఆస్ప త్రి వైద్యులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

అధికారికి వినతి పత్రం అందజేస్తున్న రామిరెడ్డి

దుబ్బాకటౌన్, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ):మండలంలోని మల్లన్న సాగర్ 4ఎల్ డిస్ట్రిబ్యూటరీ కాల్వ నిర్మాణం కోసం భూములు కోల్పో యిన రైతు లకు ప్రభుత్వం అదనపు పరిహారం ఇచ్చి ఆదు కోవాలని దుబ్బాక మండలం చీకోడ్ గ్రా మం మాజీ ఎంపీటీసీ సభ్యు లు ఎల్ రామి రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేం ద్రమైన సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో జిల్లా భూసే కరణ అదికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. రామిరెడ్డి మాట్లాడుతూ దుబ్బాక మండల పరి ధిలోని చీకోడ్, కమ్మర్ పల్లి, అచ్చు మాయి పల్లి, గ్రామాల రైతులు సాగు చేసు కుంటున్న పం టల భూముల నుం డి మల్లన్న సాగర్ 4ఎల్ కాల్వ పోవ డంతో రైతులు తీవ్రం గా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూము లు చాల వరకు కోల్పో యిన రైతులకు ప్రభుత్వం కొద్ది మేరకు పరిహారం అంద జేసిందన్నారు. దీంతో ఆ రైతు కుటుం బాలు భూములు నష్టపోయి ఇబ్బందు లు పడుతున్నారని వారిని దృష్టిలో ఉం చుకొని వారికి ప్రభుత్వం అదనంగా పరి హారం అందజేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలకులు ఎంత చేసిన తక్కువేనని భూ ములు దానం చేసిన రైతులను ఆర్థిక సహాయం అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయండి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్యదర్శులు

చేర్యాల, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) : సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 21నుంచి 22 వరకు జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలను జయ ప్రదం చేయాలని ఎస్ఎ ఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్య క్ష, కార్యదర్శులు మైసం పల్లి రాహుల్, తాడూరి భరత్ కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని పాత బస్ స్టాండ్ వద్ద బుధవారం మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా 21న భారీ బహిరంగ సభ ఉంటుందని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనా లని కోరారు. ఈ మహాసభలో విద్యార ంగ సమస్యలపైన చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను తీసుకోబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెనిన్ రాజ్, భరత్, శివ, సంజు, రమ్య, మానస, శ్రావణి, అఖిల, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య నేతల సమావేశం

ముఖ్యనేతల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

కొమురవెల్లి, ఫిబ్రవరి 12 (ఆంధ్రప్రభ) : కొమురవెల్లి మండలం గురువన్నపేట, పోసాన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాగిత శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్, లింగంపల్లి కనకరాజు, కార్యదర్శి వెంకీ కనకయ్య, పంజాల మల్లేశం, మండల ఆర్గనైజర్ జంగని రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుపుల రాజు, తురాయి నవీన్, ఎంటే శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, రాగం ప్రభాకర్, ఎస్సీ సెల్ ఎరుపుల కృష్ణ, జనగాం శ్రీకాంత్, బ్రాహ్మణపల్లి, చంద్రం బుడిగె ఐలెన్ గౌడ్. బుడిగే అశోక్, ములుగు బద్దిరాజు, పుట్ట రమేష్, వంగలి నరసింహులు, కూర చంద్రం, బూరుగు గణేష్, కిరణ్, సోషల్ మీడియా చింతల రమేష్, గురువన్నపేట, పోసానిపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మృతున్ని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, ఫిబ్రవరి12(ఆంధ్రప్రభ): గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర బండారి రవీందర్ ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా బుధవారం మృతుని కుటుంబాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అంద జేశారు. ఆయన వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకుడు విష్ణు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, నాయకులు యాదగిరి, బిక్షపతి, నరేష్ తోపాటు కార్యకర్తలు ఉన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

బంగారు అభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు అభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు అభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే" మరియు "ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 24 ఫిబ్రవరి, 2025 (తేది)న మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30** (ఇ-వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు అభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు

క్ర. సం.	శాఖ పేరు	రుణఖాతా నెంబరు	ఖాతాదారు పేరు	చెల్లించవలసిన మొత్తం బకాయి	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	జహీరాబాద్	XXXXXXXXXX8011	చౌల ఉమాకాంత్ రెడ్డి	103890	02-జనవరి-25	24.8	23.6

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. **మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం)** ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు అభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **27 ఫిబ్రవరి, 2025**న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942512322	మెడోజి ఆర్ ఛారీ	తండ్రి మెడోజి	4-93, వర్గల్ గ్రామం, వర్గల్ మండలం, మెదక్, సిద్దిపేట, తెలంగాణ 502279	10-07-2024	2,36,380.56

వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్